ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు.

2. చట్టబద్ధమైన పాలన అనేది ఒక సంక్షేమ పథకమో లేదా ఆర్థిక విధానమో కాదని, అది అధికార దుర్వినియోగాన్ని అరికడుతుందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

3. పెట్రోల్, డీజిల్ విక్రయాలపై విధించిన తాత్కాలిక నియంత్రణలను రేపటి నుండి పూర్తిగా ఎత్తివేస్తూ కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

4. భారత మహిళల క్రికెట్ జట్టు లాస్‌ఏంజెలెస్ లో 2028 లో జరిగే ఒలింపిక్స్ కు అర్హత సాధించింది.

**PREZ - ANDHRA PRADESH**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు పర్యటిస్తారు. ఈరోజు విజయనగరంలోని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్నాతకోత్సవ వేడుకకు హాజరవుతారు. అనంతరం, రేపు అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్నాతకోత్సవ వేడుకలో పాల్గొంటారు.

NSD

**CJI IDEA ADDRESS**

స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ సదస్సులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక ప్రసంగం చేశారు. 'రూల్ ఆఫ్ లాను రక్షించడం - భారత్, స్వీడన్ అనుభవాలు' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ... చట్టబద్ధమైన పాలన అనేది ఒక సంక్షేమ పథకమో లేదా ఆర్థిక విధానమో కాదని, అది తనంతట తానుగా ఉపాధిని సృష్టించలేదని, పేదరికాన్ని నిర్మూలించలేదని, కానీ అంతకంటే ప్రాథమికమైన అధికార దుర్వినియోగాన్ని అరికడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు తమ ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోకుండా నిరోధిస్తూ, ప్రజలందరినీ చట్టం ముందు సమానులుగా చూసేలా, నిరంకుశ పాలన వల్ల ఏ ఒక్కరూ బలహీనపడకుండా ఉండేలా చట్టబద్ధమైన పాలన క్రమశిక్షణను నేర్పుతుందని వివరించారు. వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించడంలో న్యాయవ్యవస్థ స్వతంత్రత, రాజ్యాంగ ప్రజాస్వామ్యం ఎంతో కీలకమని జస్టిస్ సూర్యకాంత్ ఉద్ఘాటించారు. న్యాయ సమీక్ష అనేది న్యాయస్థానాలకు ఉన్న అధికారం మాత్రమే కాదని, అది కోర్టులకు అప్పగించబడిన రాజ్యాంగపరమైన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

NSD

**HEALTH CONFERENCE- NADDA**

దేశంలో ప్రాథమిక , ద్వితీయ, తృతీయ స్థాయి ఆరోగ్య సేవలను విస్తరిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేశామని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన 16వ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సదస్సులో మాట్లాడుతూ మంత్రి... ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే తొలి కేంద్రాలుగా దేశవ్యాప్తంగా ఒక లక్షా 86 వేల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ప్రాథమిక , ద్వితీయ వైద్య కేంద్రాల అనుసంధానాన్ని మెరుగుపరిచామన్నారు.

అలాగే వెనుకబడిన, వైద్య సేవలు సరిగ్గా అందని జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి.. దేశంలో కొత్తగా 23 ఎయిమ్స్, 157 కంటే ఎక్కువ వైద్య కళాశాలలను నిర్మించి తృతీయ శ్రేణి వైద్య సంరక్షణను బలోపేతం చేశామని నడ్డా వివరించారు.

**BYTE JP NADDA**

**NSD**

**SHIVRAJ - NORTH EAST**

కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు నుండి ఈశాన్య రాష్ట్రాలలో రెండు రోజుల పాటు పర్యటిస్తారు. అస్సాంలోని గువహటిలో ఈరోజు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, వరదల వల్ల పంటలు, గ్రామాలు, మౌలిక సదుపాయాలపై పడిన ప్రభావాన్ని, సహాయక చర్యల పురోగతిని అంచనా వేస్తారు. రేపు అరుణాచల్ ప్రదేశ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి , పంట పొలాలు , సహాయక శిబిరాలను వైమానిక , భూతల సర్వేల ద్వారా పరిశీలిస్తారు. ఈ సందర్భంగా బాధితులైన రైతులు , స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటారు . అనంతరం అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ మంత్రులు, అధికారులతో సమావేశమై పంట నష్టపరిహారం , బీమా చెల్లింపులు , దెబ్బతిన్న రోడ్లు, వంతెనల పునర్నిర్మాణ వ్యూహాలపై మంత్రి చర్చిస్తారు.

**NSD**

**PETROLEUM - WITHDRAW RESTRICTIONS**

పెట్రోల్, డీజిల్ విక్రయాలపై విధించిన తాత్కాలిక నియంత్రణలను రేపటి నుండి పూర్తిగా ఎత్తివేస్తూ కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు భారీగా పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దేశీయ రిటైల్ ధరలను స్థిరంగా ఉంచి సామాన్య వినియోగదారులను కాపాడింది. అయితే దీనివల్ల సాధారణ రిటైల్ ధరలకు, పరిశ్రమలు కొనే బల్క్ ధరలకు మధ్య పెద్ద వ్యత్యాసం ఏర్పడింది. ఈ ధరల తేడాను ఆసరాగా చేసుకుని జరిగే అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్,

నిల్వలను అరికట్టడానికి ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన కొన్ని తాత్కాలిక ఆంక్షలను విధించింది. ఇందులో భాగంగా రిటైల్ బంకుల్లో ఒక వాహనానికి లేదా ఒక వినియోగదారునికి రోజుకు గరిష్టంగా 200 లీటర్ల డీజిల్‌ను మాత్రమే పరిమితం చేశారు. ఈ నియంత్రణలు దేశవ్యాప్తంగా సామాన్యులకు ఇంధన కొరత లేకుండా చేయడంలో, పంపిణీని క్రమబద్ధీకరించడంలో విజయవంతంగా తోడ్పడ్డాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా పరిస్థితి పూర్తిగా మెరుగుపడి, సరఫరా వ్యవస్థ మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఇంధన నిల్వలను సమీక్షించిన ప్రభుత్వం, ఇకపై ఈ తాత్కాలిక నియంత్రణలు కొనసాగించాల్సిన అవసరం లేదని భావించి వీటిని పూర్తిగా ఉపసంహరించుకుంది.

**NSD**

**DELHI - EV POLICY**

ఢిల్లీ కేబినెట్ నూతన ఎలక్ట్రిక్ వెహికల్ ( EV) విధానానికి ఆమోదం తెలిపింది. రేపటి నుండి నాలుగు దశల్లో అమలు కానున్న ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. 31 మార్చి 2030 నాటికి ఢిల్లీలో రవాణా వ్యవస్థను పూర్తిగా ఉద్గార రహితంగా మార్చడమే దీని లక్ష్యం. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా మాట్లాడుతూ ... నగర ప్రజల శ్రేయస్సు కోసం ఢిల్లీని కాలుష్య రహిత నగరంగా మార్చడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశమన్నారు. వచ్చే నాలుగేళ్లలో దీనిని దశలవారీగా అమలు చేయడానికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు.

బైట్ ... రేఖా గుప్తా, ఢిల్లీ సీఎం

**NSD**

## WOMEN CRICKET - OLYMPIC BERTH

భారత మహిళల క్రికెట్ జట్టు 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్ కు అర్హత సాధించింది. ప్రస్తుత ప్రపంచకప్‌లో అత్యుత్తమ స్థానంలో నిలిచిన ఆసియా జట్టుగా భారత్ విశ్వ క్రీడలకు క్వాలిఫై

అయింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిన్న ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించింది. మహిళల విభాగంలో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లు కూడా ఒలింపిక్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. ప్రతి ఖండం నుండి ఒక జట్టు చొప్పున నేరుగా కేటాయించారు. ఐసీసీ ర్యాంకింగ్స్ తో సంబంధం లేకుండా , ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆధారంగా ఈ నాలుగు ఖండాల జట్లను ఎంపిక చేశారు. మరోవైపు, భారత పురుషుల క్రికెట్ జట్టు ఒలింపిక్స్ కు నేరుగా అర్హత సాధించాలంటే ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీ టీ 20 ర్యాంకింగ్స్ లో ఆసియా ఖండంలోనే అగ్రస్థానంలో నిలవాల్సి ఉంటుంది.

**NSD**

**EVE IMD-WEATHER**

ఈశాన్య భారతం , బిహార్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్‌లతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కూడా ఈరోజు భారీ వర్షాలు , ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య భారతంలో రాబోయే 4 రోజుల్లో ఉష్ణోగ్రతలు 4 నుండి 5 డిగ్రీల వరకు తగ్గుతాయని ఐఎండీ పేర్కొంది.

NSD

**SHUKLA MP-I 30.06.2026**

## PREZ - ANDHRA PRADESH

President Droupadi Murmu will embark on a two day visit to Andhra Pradesh beginning today. The President will attend the first convocation ceremony of the Central Tribal University of Andhra Pradesh at Vizianagaram today. Later, the President will attend the first convocation ceremony of the Central University of Andhra Pradesh at Ananthapuramu tomorrow.

**CB/SHIVANG/0550**

**SKS NP-II 29.06.2026**

**CJI IDEA ADDRESS**

Chief Justice of India (CJI) Surya Kant today said that the rule of law is neither a welfare scheme nor an economic policy, and it rather disciplines the exercise of power to ensure that no person is left vulnerable to the whims of an arbitrary government. The CJI was delivering the keynote address at the International Institute for Democracy and Electoral Assistance (IDEA) conference in Stockholm. The theme of the conference was 'Safeguarding the Rule of Law -- Experiences from India and Sweden'. Justice Kant underscored the centrality of the rule of law, judicial independence and constitutional democracy in safeguarding individual liberties, asserting that judicial review is not merely a power but a constitutional duty entrusted to the courts. He said, the rule of law is neither a welfare scheme nor an economic policy. It does not, by itself, bake bread, create livelihoods or remove poverty. What it does is something more fundamental, though less immediately visible: it disciplines the exercise of power. It ensures that public authority acts through known, stable and general rules; that citizens are treated as equals before the law; and that no person is left vulnerable to the whims of arbitrary government, he said.

Tracing the roots of Indian legal consciousness to ancient traditions of 'Dharma' that predate common law by millennia, the CJI said the principles of judicial independence and the rule of law are not mere post-colonial imports from the West. He referred to India's constitutional journey since independence and described the Constitution as a framework that guarantees rights while distributing powers among the legislature, executive and judiciary.

<>**PTI/0039 HRS**

**SHUKLA MP-I 30.06.2026**

**PETROLEUM - WITHDRAW RESTRICTIONS**

The Government has decided to withdraw the temporary regulatory measures governing the sale and distribution of Petrol and Diesel. The Ministry of Petroleum and Natural Gas said that with effect from 1st July, 2026 the temporary measures will be lifted from Motor Spirit and High

Speed Diesel through retail outlets of Public Sector Oil Marketing Companies.

According to the statement, during the period of disruptions arising from the West Asia crisis, the government continued to shield retail consumers from the sharp increase in international fuel prices by maintaining stable retail prices of petrol and diesel. This led to a significant price difference between retail fuel prices and those applicable to bulk consumers. The Ministry said that to address this situation, the temporary regulatory measures, introduced on 12th of this month, prescribed a temporary limit of 200 litres of High Speed Diesel per customer or vehicle per day at retail outlets and required industrial, institutional and commercial consumers. The measures were aimed at preventing black marketing, hoarding and diversion of diesel while ensuring uninterrupted availability of petrol and diesel to retail consumers. Following a review of the supply situation of petroleum products in the country, the Government has concluded that the temporary regulatory measures are no longer required in the public interest. The temporary measures helped ensure adequate availability of petrol and diesel across the country while safeguarding the interests of retail consumers. Their withdrawal reflects the improvement in the supply situation and the restoration of normal supply arrangements.

**CB/SHIVANG/AMAN/0515**

**SHUKLA MP-I 30.06.2026**

**SHIVRAJ - NORTH EAST**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan will be on a two day visit to the Northeast beginning today. Mr Chouhan will hold a high-level review meeting in Guwahati, Assam. The meeting will review the impact of the floods on crops, villages, and critical infrastructure in Assam and adjoining areas, assess the progress of ongoing relief operations, and discuss the requirements for further assistance and intervention. Following the review in Assam, Mr Chouhan will visit the flood-affected areas of Arunachal Pradesh tomorrow. He will undertake both aerial and ground surveys to assess the condition of flood-hit villages, agricultural fields, and relief camps. During the visit, the minister will interact directly with affected farmers, local residents, women's groups, and youth to understand the effectiveness of the relief measures

undertaken so far and identify the immediate additional support required. Later in the day, Mr Chouhan will also hold meetings with Ministers of the Arunachal Pradesh Government, senior officials, and other public representatives. The discussions will focus on assessment of crop losses, compensation and crop insurance payments for affected farmers, restoration of flood-damaged roads, bridges, and embankments, as well as strategies for rebuilding rural infrastructure.

**CB/AMAN/0413**

**SHUKLA MP-I 30.06.2026**

**DELHI - EV POLICY**

Delhi Cabinet has approved the Delhi Electric Vehicle (EV) Policy. Set for a phased four-year rollout starting from 1st of July, the ambitious framework commits a massive fiscal outlay of 15 thousand crore rupees to completely transition the national capital toward zero-emission transit by 31st March 2030. Addressing a press conference in New Delhi, Delhi Chief Minister Rekha Gupta said that the policy focuses entirely on electric vehicles, specifically zero-emission vehicles with the ultimate goal of gradually transforming Delhi into a pollution-free city for the benefit of its residents. She said that the government has devised a comprehensive plan to execute this in phases over the next four years. Ms Gupta said that the government is planning to invest 8 thousand crore rupees in creating EV infrastructure and waiving road taxes year-on-year. She added that in total, the people of Delhi will receive benefits worth approximately 15 thousand crore rupees through this policy.

**Byte- Rekha Gupta**

**https://x.com/ANI/status/2071539981957677363**

**CB/AMAN/0554**

**SANJIO EP-I 29-06-2026**

**EVE IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange colour warning for very heavy rainfall over parts of North East India, Sub-Himalayan West Bengal, Bihar, Konkan, Goa, Maharashtra, Karnataka, Kerala and Mahe tomorrow. Heavy rainfall is also expected over Odisha, Jharkhand, Uttar Pradesh, Uttarakhand, Madhya Pradesh, Vidarbha, Chhattisgarh, Telangana, Tamil Nadu, Puducherry and Karaikal during the

next two days. The Met Department said that conditions are favourable for further advance of southwest monsoon into parts of Gujarat, Madhya Pradesh, Chhattisgarh, Jharkhand, Bihar, Uttar Pradesh and Uttarakhand during the next two days.

IMD also forecast thunderstorm accompanied by lightning and gusty winds over Jammu-Kashmir, East Rajasthan, Gujarat, Marathwada, Andhra Pradesh and Lakshadweep tomorrow.

The Met Department further predicted heat wave conditions over Delhi, Haryana and Chandigarh for tomorrow. IMD said that a gradual fall in maximum temperatures by 4 to 5 degrees Celsius is expected over Northwest India during the next four to five days.

For Delhi, IMD has forecast a partly cloudy sky tomorrow. According to the Weather Agency, the maximum temperature will be around 39 to 41 degrees Celsius in the national capital while the minimum temperature will hover around 28 to 30 degree Celsius tomorrow.

**<><>SAMARTH/1923**

**SANJIO EP-II 29.06.2026**

**WOMEN CRICKET - OLYMPIC BERTH**

The Indian women's cricket team has become one of the first sides to qualify for the Los Angeles 2028 Olympic Games. However, the men's team will have to finish as Asia's highest-ranked side in the ICC Men's T20 rankings by the end of this year to secure direct qualification. The International Cricket Council today confirmed that India, alongside Australia, Great Britain and South Africa, have booked their places in the women's T20 competition at Los Angeles 2028 Olympic games.

The direct qualification places were capped at one team from each continent. Unlike the men's event, the women's competition does not use ICC rankings to determine the first four qualifiers. Instead, the ongoing Women's T20 World Cup serves as the primary qualification tournament, with the best-performing eligible team from each of the four continents earning an Olympic berth.

The men's qualification pathway follows a different route. Four direct Olympic berths will be awarded through the ICC Men's T20 International

rankings, with the highest-ranked eligible National Olympic Committee (NOC) from Africa, Asia, Europe and Oceania qualifying automatically.

The rankings at the end of this year will determine the four continental representatives, meaning India must finish as Asia's highest-ranked eligible side to secure a direct ticket to Los Angeles. Cricket will return to the Olympic Games at Los Angeles 2028 after a gap of 128 years, with six teams each competing in the men's and women's T20 events.

**<><><> Bhupendra/IANS/1818**